# 231

యిర్మీయా 33:3; ఎఫెసీ 3:20; యెషయా 65:24

పల్లవి: ఓ సర్వశక్తుడా నా సత్య దేవుడా
సర్వదా నిను నే స్మరియింతును

అ॥ప॥ ఆనందమే మహదానందమే
ఆశ్చర్యకరుడు యేసుండు
నా పాపముల క్షమియించెను

1. చెరనుండి నేను - మొరపెట్టగా
పరము నుండి - ఉత్తరమిచ్చెను ॥ఆనంద॥

2. గూఢమైన - సంగతులన్
గ్రహించునట్లు - ప్రభుచేయున్ ॥ఆనంద॥

3. అడుగువాటికన్న - ప్రభువు
అత్యధికముగా - దయచేయును ॥ఆనంద॥

4. ఊహకు మించిన - కార్యములన్
మహా ప్రభు నడిగిన - నెరవేర్చును॥ఆనంద॥

5. వేడుకొనక - మునుపే ప్రభు
వడిగా మాకు - ఉత్తరమిచ్చును ॥ఆనంద॥

6. మునుపటికన్న - అధికముగా
మేలుల మాకు - కలుగజేయున్ ॥ఆనంద॥

7. ప్రార్ధనకు - ప్రతిఫలముల్
ప్రియముగ నొసగును - హల్లెలూయ॥ఆనంద॥